# త్రిభుజాకార దృశ్యాలు

గోరాశాస్త్రి

అతడిని ప్రతి పాఠకుని ఎదుటా హాజరు పెట్టడం అసాధ్యం. (న్యాయశాస్త్ర నిర్వచనం ప్రకారం "పాఠకుడు" అంటే "పాఠకురాలు" అనే అర్థంకూడా గర్భితమై ఉంది.) అతడు అందగాడు అందామా? పోనీ అందాము. ఇందులో పోయిందేముంది? నా అనుంగు ఆంధ్రదేశంలో అసలే నాకు శత్రువు లెక్కువ. కనీసం ఒక్కడినైనా, "నువ్వు అందగాడివి!"- అంటే అతని మనస్సు రంజిల్లి, హృదయం ఉప్పొంగి, ఆ పారశ్యంలో నన్ను మంచి వాడంటాడేమో చూడాలి.

ఇంతకూ - అత డెవరు? ఏం చెప్ప గలను? నవరు జాతి రత్నం ఒక నవయౌవ నుడు. ఉత్సాహి అనడంలో సందేహంలేదు దేనిపట్ల ఉత్సాహం అంటే - చెప్పలేను. సరే, ఏం చేస్తూంటాడు? క్షణం తీరికలేని పనులు అతడికి చాలా ఉన్నాయి. తక్కిన పనులేవీ అడ్డంరానప్పుడు, కాలక్షేపం లేక ఏమీ తోచనప్పుడు కాలేజీకి వెళుతూంటాడు. సర్వదా "డ్రెయిన్‌పైప్" పంట్లాం, సప్తవర్ణాల బుష్‌షర్టూ ధరిస్తాడు. ఋష్యశృంగుడివలె - అనగా లలాటఫలకంమీద మొలిచిన ఒకే ఒక కొమ్మువలె, జుత్తు దువ్వుతాడు. తక్కిన జుత్తు అంటకత్తెర వేయిస్తాడు. కాళ్ళకు"హైహీల్స్" జోడు; కళ్ళకు కాటుక; పెదవులకు లిప్‌స్టిక్; చేతిగోళ్ళకు రంగు.

అదీ అతని బాహ్యాకారం. సినిమా పరిభాషలో చెప్పాలంటే "లాంగ్‌షాట్"లో చూస్తే స్త్రీయో, పురుషుడో తేల్చుకోవడం "డేగకన్ను" ఉన్నవాళ్లకుకూడా కష్టం. నేను అతిశయోక్తి వ్రాస్తున్నానని అనుకునే పాఠకులకు యిదే నా ఆహ్వానం: జంటనగరాలకు సరాసరి (వారి స్వంత ఖర్చుమీద మాత్రమే) వచ్చి నన్ను కలుసుకుంటే అటువంటి యువకులను డజన్లకొద్దీ చూపించగలను.

సరే - ఏమిటి అతగాడి సంగతి? - అని విసుగ్గా ప్రశ్నిస్తే - పిసరంత ఓర్మికూడా లేక పోతే ఎలాగ - ? అని నేనూ ప్రశ్నిస్తాను.

అవధారు దేవా? పాఠక మహాశయా! కథా క్రమం బెట్టిదనిన—

ఆ యువక శిరోరత్నం కనీసం వారానికొకసారైనా వచ్చి - అందులోనూ క్షణం వ్యవధిలేకుండా దినపత్రిక కార్యాలయంలో తికమకలు పడుతున్నప్పుడు - నన్ను కటాక్షిస్తారు. ఎదుటనున్న కుర్చీలో నిదానంగా కూర్చొని ఒక కాగితం అదిస్తాడు. సంపాదక లేఖల శీర్షికలో అర్జంటుగా "ప్రింటు" చేయించమని ఆదేశిస్తాడు. "ఆర్యా!" లేఖలోని విషయమేమిటి?— నేటి సినిమాలలో "అసభ్య" దృశ్యాలు, "అశ్లీల" దృశ్యాలు ఎక్కువగా ఉన్నాయట! సినిమా తారలు అర్ధనగ్నంగా దుస్తులు ధరించి, రకరకాల భంగిమల్లో సరస సల్లాపాల దృశ్యాలు ప్రదర్శిస్తూంటే వాటిని చూసి యువతీ యువకులు చెడిపోతున్నారట. సినిమా పోస్టర్లు మరీ దారుణంగా ఉన్నాయట. ప్రభుత్వం వెంటనే కలగచేసుకుని భారతీయ సంస్కృతిని రక్షించాలని అతని హెచ్చరిక. లేఖలో భాష యిదికాదు. అదొక గమ్మత్తయిన బాషలో వ్రాసుకొస్తాడు. భావంమాత్రం అదే.

ఆ యువకుడిని చూస్తేనే నాకు ముచ్చట వేస్తుంది. అతడి మనస్తత్వాన్ని తలచుకుంటేనే చాలు, నా ఆనందానికి పట్టపగ్గాలుండవు.

సుదూర భవిష్యత్తులో అతడు తప్పకుండా కాంగ్రెస్ మంత్రి అవుతాడనడానికి సందేహం లేదు. అర్హతలన్నీ అప్పుడే అలవరచుకున్నాడు. డిగ్రీ కోర్సు చదువుతున్నాడుగాని అక్షరాలా వర్ణక్రమం రాదు. అదొక గొప్ప అర్హత. తాజా ఫ్యాషన్ అమెరికన్ యువకుడివలె ముస్తాబై సర్వోదయవాదులు వ్రాయవలసిన సంపాదక లేఖ వ్రాసుకొస్తాడు. ఎందుకు- కేవలం అచ్చులో తన పేరు పడాలి. ఎవరో పెద్దలు, పలితకేశులు, సినిమాల్లో అర్ధనగ్న దృశ్యాలను తలుచుకొని ఏదో విమర్శలు చేస్తే విని వుంటాడు. అంతే. అదే బాణీతో సంపాదక లేఖ వ్రాస్తే ఎడిటర్లు అచ్చు వేసుకుంటారని భావించాడు.

దీర్ఘాలోచనలో మునిగిపోతాడనుకుంటున్నా తప్పు మాట!

అతడిని కూర్చోబెట్టి అప్పుడప్పుడు బాతాఖానీ వేస్తూంటాను.

"వారానికి ఎన్ని సినిమాలు చూస్తూంటారు మహాశయా?" అని అడిగాను. "కనీసం పది సినిమాలైనా చూస్తూంటానండి!" అని గర్వంగా చెప్పాడు—"మనలో మనమాట. సినిమాలలో ప్రణయ సన్నివేశాలు, అర్ధనగ్న సుందరాంగుల సొంపుసొంపులు, మీకు హాయినిచ్చి చక్కిలిగింతలు పెట్టవూ!" అన్నాను. కాస్త సిగరెట్టు పొగవదిలి, "నిజమేనండి! మళ్ళీమళ్ళీ చూడాలనిపిస్తుందండి!" అంటూ పరవశంగా కొన్ని దృశ్యాలను వర్ణించడం మొదలు పెట్టాడు. పోస్టర్లుకూడా అద్భుతంగా ఉంటాయని ఒప్పుకున్నాడు. "అబ్బబ్బ!—ఆ మధ్య "చిత్రలేఖ" సినిమా పోస్టర్లు చూశారూ-రహస్యంగా ఒకటి తెచ్చి నా గదిలో అంటించానండీ!" అన్నాడు.

"అయితే మరి అసభ్యం, అశ్లీలం — యీ గొడవలు మీకెందుకు?" అన్నాను. కొంచెం తటపటాయించి, ముసిముసి నవ్వులు నవ్వుతూ, "ఏదో ఒక సమస్య తీసుకుని వీలైనంత ప్రచారం చేస్తే తప్ప పలుగురి దృష్టినీ ఆకర్షించి పైకి రావడం ఎలాగండి మరి?"—అని సూటి ప్రశ్న వేశాడు. "ఉద్దండుడవు డింభకా! నీకు వర్ణక్రమం రాకపోతేనేంగాక నేటి సంఘంలో పైకి రావడానికి ఉపకరించే చిట్కాలను ఉగ్గుపాలతోనే అర్థం చేసుకున్నావు. కాలక్రమాన కాంగ్రెస్ మంత్రివి అవుతావులే! శుభం!" అని దీవించాను.

అలాగంటే నవ్వేశాడు.

అసభ్యం, అశ్లీలం అంటే ఏమిటి? కనీసం ఒకందుకు సినిమాలలోని కామప్రేరణ దృశ్యాలకు అందరం కృతజ్ఞత చెప్పుకోవాలి. ప్రభుత్వం సరిగా గ్రహించడంలేదుగాని, దేశంలో యింకా మిగిలి ఉన్న రాజకీయ సుస్థిరతకు, శాంతి భద్రతలకు, అసలు సంరక్షకులు సినిమా నటీమణులు. సమాజంలో అంతర్లీనంగా బోలెడంత అశాంతి ఉంది. సామాన్యుడు యీషణ్మాత్రమైనా సుఖపడే మార్గాలన్నింటినీ కాంగ్రెస్ పాలకవర్గం క్రమంగా ఒక్కటొక్కటే మూసివేస్తున్నది. గది తలుపులన్నీ బంధించి పిల్లిని చావగొట్టినట్లు చావగొడుతున్నది.

ఇరవైయేళ్ళ నుండీ అమలు జరుపుతున్న ప్రొహిబిషన్ విధానం ధర్మమా అని—దొంగతనంగా మద్యాన్ని ఉత్పత్తి చేసేవాళ్ళూ, విక్రయించేవాళ్లూ, వాళ్లను నిరోధించవలసిన ఉద్యోగులూ-అందరూ సులభంగా ధనవంతులవుతున్నారు. ధనికస్వాములకూ అధికారేత్యాది స్వాములకూ విదేశమదిరతోసహా రంగురంగుల పానీయాలన్నీ అవలీలగా లభిస్తాయి.

మరి ప్రొహిబిషన్ ఎవరికోసం? చట్టం అనేసరికి హడలిపోయి మోకరిల్లే అల్ప జీవులకు!

అన్నోదకాల నుండి అన్నింటికీ కరువు; నిత్యజీవితం అత్యధికులకు పీడకలగా పరిణమించింది. పారిపోదామంటే మార్గంలేదు. వినోదం, విశ్రాంతి—అన్నీ కరువైనాయి.

అందువల్ల ఊహాజగత్తు ఒక్కటే శరణ్యం. లేదా, దుర్భరస్థితి భరించలేక మనిషి పిచ్చెక్కుతాడు. కాకపోతే తిరగబడతాడు. ఆ రెండూ జరగకుండా ఇవాళ సమాజాన్ని కాపాడుతున్నదేమిటి? సినిమా అందించే ఎస్కేపిజమ్!

అన్నానికి, మంచినీటికి, అందుబాటు ధరలో వస్త్రానికి, జీవితంలో భద్రతకు కనీసం

ఒక పద్ధతికి, అర్థానికి, స్కూలులో సీటుకు, బస్సులో, రైలులో చోటుకు, అవ్యాజస్నేహానికి, గృహ జీవనంలో స్థిమితానికి, త్యాగాభిమానాలకు—అన్నింటికీ, యింకా ఎన్నింటికో కరువు ఏర్పడింది.

మనిషి క్రమంగా ఏకాకి అవుతున్నాడు. లౌకికంగా, ఆధ్యాత్మికంగా ఒంటరిగాడైనాడు, చదువుసంధ్యల్లో ప్రతిభకు ఆదరణలో, కృషిలో, విశ్వాసం నశించింది. ఒంటరిగాడైన మనిషి భయపడతాడు. తన చుట్టూరా క్రిక్కిరిసిన మనుష్యుల గుంపు ఉంది, కాని సంఘం అనేది ఏది? సాంఘిక చైతన్యం, బాధ్యత—ఏవీ?

లేవు. సంఘం అనేది కన్నుమూసింది. హంస ఎగిరిపోయింది. పథసూచికలను పీకేశారు. ఎటు పోవాలి? ఆత్మవిశ్వాసం సడలింది. తనకన్నగడుసువాడు, అడ్డదారి తెలిసినవాడు తన భుజంమీదనెక్కి అఱిగదొక్కి అతడు మాత్రం అమాంతంపైకి ఎగబాకుతున్నాడు.

ఏదో ఒక ఆలంబనం, విశ్వాసం లేనిదే మనిషి బతకలేడు. ప్రతి ప్రాణి తన వ్యక్తిత్వానికి పరిగణనకోసం తహ తహ లాడుతుంది. ఆలంబనలన్నీ తుడిచి వేసినప్పుడు? జీవితం నొప్పిగా ఉన్నప్పుడు?

అప్పుడు మనిషి ఇంద్రియ సుఖాల ఒడిలో తల దాచుకోవడానికి ప్రయత్నిస్తాడు. వికిర చేష్టలు చేస్తాడు.

తప్పేమున్నది? ఛస్తాడా మరి?

యధార్థ జీవనం పీడకలగా ఉన్నప్పుడు, ఏదో విధంగా మధుర స్వప్నంలోకి పారిపోవాలి. ఎలాగ? ఏది దారి?

కామం అనేది ఆదిభౌతికవాంఛ. అన్ని కోర్కెలతోపాటు అది కూడా తీర్చుకోవడం మానవుడికి అవసరం. తక్కినవన్నీ అయోమయంగా ఉన్నప్పుడు కామవాంఛ ప్రకోపించి సహస్రరూపాలు దాలుస్తుంది. నిస్తేజమైన సాంఘిక అవ్యవస్థలో జీవిస్తున్నప్పుడు అదొక్కటే సుఖశాంతుల నిస్తుంది. పెద్దలు ఎంతగా జుత్తు పీక్కున్నా, చిత్తశుద్ధిలేని ప్రబోధాలు ఎన్ని చేసినా, నిరర్థకం. అన్నట్లు—కొందరు పెద్దలు మాత్రం ఏం చేస్తున్నట్లు? యోగివేమన చెప్పినట్లు "పదవులందు, స్త్రీల పెదవులందు"—నిమగ్నమై ఏకాగ్రదీక్షతో రెండింటినీ ఆరాధించడంలేదా?

చాలా కాలం క్రితం శ్రీమాన్ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారు "రాయలనాటి రసికత" అనే శీర్షికపెట్టి గొప్ప వ్యాసం వ్రాశారు. శ్రీకృష్ణదేవరాయల చల్లని దొరతనంలో హంపీ-విజయనగరవాసులు, ఎంత నాగరికంగా జీవించేవారో చతురుల నోరూరేటట్లు వర్ణించారు. సన్నని వలువలు, శీతలపానీయాలు, కామోద్దీపకమైన తాంబూలసేవనం, సర్వాలంకృత మందిరాలు, సాలంకృత సుందరీమణులు వాళ్ళ నర్మోక్తులు, కేళీనికుంజాలు—ఆహా!—జీవితం అత్యంత రమణీయంగా రుచివంతంగా

(తరువాయి 111 పేజీలో)

(56 వ పేజీ తరువాయి)

వెనక్కి వంచి మళ్ళా దగ్గరగా తెచ్చుకొని గుండెల కత్తుకొని చెంపా చెంపా అన్చి!

"చెప్పనే! మరింక వెళ్ళు! ఎవరూ చూడకుండా మీవాణ్ని గట్టిగా ముద్దెట్టేసుకో! వెళ్ళు వెళ్ళు వెళ్ళు!" అంటూ పద్మజని సాగనంపింది

హృంగలోంచి పొంగిపొర్లే ఆడతనానికి సిగ్గుపడుతూ సర్జికల్ వార్డువైపు నడిచింది పద్మజ.

మధ్యాహ్నం పన్నెండు దాటింది.

సర్జికల్ వార్డులో మూడోనెంబరు మంచం మీద ఎత్తుగా పేర్చిన తలగడాలకి జేర్లబడి కూర్చున్నాడు భవానీశంకరప్రసాద్.

అతని మంచానికి ఓ ప్రక్కగా ఓ చిన్న బల్లమీద ఓ ఇరవయ్యేళ్ళ అమ్మాయి కూర్చొని అతనివైపు చల్లని వెన్నెల్లా చూస్తోంది. పద్మజ రాగానే ఆమె తలెత్తి చూసి ఎంతో సంతోషంగా నవ్వి లేచి నిలబడింది

"ఏం పద్మా? ఇలా వచ్చేవేం?" అంది పైట సరిగా సర్దుకు వేసుకొంటూ గిరిజ.

గిరిజ వేసిన ప్రశ్నకు మరెందుకో పద్మజ ముఖం ఎర్రగా కందిపోయింది.

(సశేషం)

( 6 వ పేజీ తరువాయి)

ఉండేదట. ధనధాన్య సమృద్ధీ, రత్నరాసుల సమృద్ధీ - సమస్తమూ పుష్కలంగా ఉన్న బంగారు కాల మది. అలాగని కనీసం చరిత్ర కారు లంటారు.

ఇప్పుడవేవీలేవు, తద్వ్యతిరేకంగా సాంఘిక వ్యవస్థ ఉన్నది. బొమ్మా - బొరుసూ. రెండు సమయాల్లోనూ మానవుడి సౌఖ్యాన్వేషణ ప్రకో పిస్తుందనేది నేడు ఋజువవుతున్నది. ఇంకొక చిన్న ఉదాహరణ: ఈశతాబ్దపు నాల్గవభాగంలో మరణించిన పాశ్చాత్య రచయిత, ఘన వైద్యుడు, రోగార్తులకు నిష్కామ్యంగా సేవ చేయటంలోనే జీవితాన్ని గడిపిన త్యాగి, డాక్టర్ ఎక్సెల్ మంధే, తన అనుభవాలను గ్రంథస్తం చేశాడు. అందులో ఒక ఉదంతం విచిత్రమైనది.

క్రిందటి శతాబ్దపు ఆఖరిదశలో ఇటలీ దేశంలో ప్లేగువ్యాధి దారుణంగా విజృంభించి పట్టణాలకు పట్టణాల జనాభాలనే పూర్తిగా తుడిచిపెట్టింది. డాక్టర్ మంధే వెంటనే అక్కడ కురికి వైద్యం ప్రారంభించాడు. ఒకపట్టణంలో జనం దినానికి వేలాది సంఖ్యతో ఈగలవలె రాలిపోతున్నారు. వీధులన్నీ శవాలమయం. తీయడానికి మనుషులులేరు. చర్చిల పెరళ్ళలో గుట్టలకొద్దీశవాలు. ఎటు చూసినా అడుగుతీసి అడుగువేస్తే శవాలు.

అలాంటి బీభత్ససమయంలో వచ్చినవిచిత్ర పరిణామాన్ని డాక్టర్ మంధే ఎంతో సాను భూతితో వర్ణిస్తాడు. ఒక్కసారిగా అక్కడిజనం ప్రవర్తన మారిపోయిందట. యువతీ యువకు లలో ఏదో చెప్పలేని ఆవేశం ప్రవేశించింది. సాంఘికమైన కట్టుబాట్లు హఠాత్తుగా పటా పంచలైనాయి. తక్కిన అనుభూతాలన్నీనశించి కామతృష్ణ ఒక్కటే విజృంభించింది. స్నేహం పరిచయం, ఏవీ అక్కరలేదు. యువతికి యువకుడు తారసిల్లితేచాలు! ప్రశ్నలులేవు, మాటలులేవు. నిరాకరణ లేదు. పరస్పరం హత్తుకు పోయేవారట! శవాలనుదాటుకుంటూ వెళ్లి చర్చిల పెరళ్లలో, సందు గొందులలో, శిధిలాల నడుమ, బాహాటంగా కామక్రీడ కుపక్ర మించేవారట. జనం చూస్తున్నారనే స్పృహ కూడా పోయింది. చూసిన వాళ్లు పట్టించుకో లేదు. ఆఖరికి తలిదండ్రులుకూడా తమ కళ్లె దుటనే ఏం జరుగుతున్నా, చైతన్యరహితంగా ఉండిపోయేవారట. మరుక్షణంలో ఎవరు మరణిస్తారో తెలియదు. అలాంటి ఘట్టంలో విలువేమిటి? ఆ యువతీ యువకులుకూడా హృదయాలు మొరటువారి సుఖదుఃఖాధిక ద్వంద్వాతీతమైన ఒకానొక నిర్లిప్త స్థితిలో అసాధారణంగా ప్రవర్తించారు. ఆ నైకాల జీని డాక్టర్ మంధే అద్భుతంగా చిత్రించాడు.

* * *

సామాజిక విలువలను అధిగమించి ఉన్న తంగా వ్యవహరించడం ఏ సంస్థకైనా అతీతం. సినిమా పరిశ్రమను వేరుచేసి చూడడం, ఆ పరిశ్రమనుండి ఎక్కువ ఆశించడం నిజంగా అన్యాయం. ఇంతకూ అసభ్యమంటే ఏమిటి? పాతికేళ్ల క్రితం ఉన్నట్లు యివాళ సినిమాలు లేవంటే పాతికేళ్ల క్రితం ఉన్న సాంఘిక విలువలు నేడున్నాయా?

సినిమా ప్రొడ్యూసర్లు, తారలు అపారంగా డబ్బు చేసుకుంటున్నారు. నిజమే; అంతకు పది రెట్లు ధనాన్ని ఆర్జిస్తున్న తక్కిన వర్గాల సంగతేమిటి? సినిమా నటీమణులు గాని, ప్రొడ్యూసర్లుగాని కనీసం ప్రజలను రంజింప చేస్తున్నారు. అర్ధ నగ్నంగా అంగసౌష్టవాన్ని ప్రదర్శిస్తున్న అభినేత్రి ప్రేక్షకులకు ఆనందా నిస్తున్నది. వక్షోజ సౌందర్యాన్నీ, జఘన సంపదనూ ప్రదర్శించి చక్కలిగింతలు పెడు తున్నది. అందుకు తగిన మూల్యాన్ని స్వీక రిస్తున్నది.

అందులో అసభ్యమేమున్నది? స్త్రీ శరీర సౌందర్యం అనాదిగా ఆరాధింపబడుతూనే వస్తున్నది

నేటి సినిమాలన్నీ సాంసారిక ఇతివృత్తా లనూ, ప్రణయగాధలనూ చిత్రిస్తున్నవి గానీ సాంఘిక సమస్యలను చిత్రించడం లేదని మరొక సమస్య. ఇవాళ సంఘ మనేది. ఎక్క

డుంది? అదికాక సాంఘిక శ్రేయస్సును అందరూ విస్మరిస్తున్నప్పుడు, సంఘాన్ని మరమ్మత్తు చేసే బాధ్యతను సినిమా తారలూ, నిర్మాతలూ నెత్తిన వేసుకోవాలనడం అసందర్భం కాదా?

అసభ్యం అనేది అనేక రకాలుగా ఉంటుంది. సంఘంలోని తక్కిన అసభ్య ప్రవర్తనలతో పోలిస్తే, సినిమా దృశ్యాలలో అసభ్యం ఏపాటిది?

బ్లాకు మార్కెటు చేసి, కల్తీ సరుకులు విక్రయించి ప్రజలను దోచుకుంటున్న వర్తక వాణిజ్య వర్గాలవారి అసభ్య ప్రవర్తన, పైకి శ్రీరంగనీతులు చెపుతూ ఆచరణలో ప్రజలను సహస్రవిధాల హింసిస్తున్న పాలకవర్గం, లిప్తపాటులో కుబేరులవుతున్న రాజకీయ పెత్తందారులు — వారి అసభ్య ప్రవర్తన సంగతేమిటి?

పరమపద సోపాన పటంలోని పెద్దపాము నోట్లో రూపాయి నోటును పడవేసి, అట్టడుగుకు దించివేసిన అధికారవర్గంవారి పాలసీల సంగతేమిటి?

తక్కినవన్నీ సర్దుకుని సంఘానికి నైతికారోగ్యం ఏనాటికైనా వస్తే, అప్పుడు సినిమాలు కూడా మార్పు చెందుతాయి. ఈ లోపుగా సినిమాలు యింకొక రకమైన సాంఘికసేవ చేస్తున్నాయి. క్షణక్షణమూ మిక్కుటమవుతున్న దుర్భరవేదనను ప్రజలు మరిచిపోవడానికి అశాంతిని కొంతసేపైనా మరిచిపోవడానికి, ఎస్కేపిస్టు సాధనం ఉపకరిస్తున్నాయి. కామోద్రేక దృశ్యాలవల్ల యువతీ యువకుల లేత మనస్సులు చెడిపోతాయా? సరే, తక్కిన విధాల వారిని బాగుపరచడానికి ప్రభుత్వం చేస్తున్నదేమిటి? అక్షరాలు నేర్పని అవకతవక విద్యావిధానం, ప్రజాస్వామ్యం పేరిట పెద్దలు నేర్పుతున్న అవినీతి, రెచ్చగొడుతున్న కులతత్వం. పదేళ్ళ కుర్రాడికి కూడా అంటించిన పదవీతృష్ణ, వీటన్నిటికన్నా సినిమాదృశ్యాలు ఎక్కువ హాని చేస్తాయా?

సినిమాల ప్రభావం యువతీయువకులపై ఎక్కువగా ఉన్నమాట వాస్తవం. దుస్తులలో ఫ్యాషన్లనుండి ప్రేమకలాపాల వరకూ సినిమాలు నేర్పుతున్నాయి. ఐతే - ప్రత్యామ్నాయ ప్రభావం ఏదైనా ఉన్నదా? విద్యాలయాల్లో గురువులు సగం అక్షరాస్యులై, కులతత్వ ప్రియులై, అధికారంలో ఉన్న నాయకులకు వందిమాగధులై ప్రవర్తిస్తున్నారు. రాజకీయ నాయకులు సరేసరి. యువతరానికి అవి నీతి నేర్పని వర్గమంటూ నేటి సమాజంలో ఉన్నదా?

లోతుగా ఆలోచించి చూస్తే, క్షణక్షణమూ నొప్పితో బాధపడుతున్న ప్రజలను కాస్త సేద దీర్చి, ఆనందాన్నిచ్చి, ప్రజలకు ఒక ఎస్కేపిస్టు మార్గాన్ని తెరుస్తున్నాయి. అది కూడా లేకపోతే ప్రజలగతి ఏం గాను. సినీతారామణుల వక్షోజ వైభవం, జఘన సంపద, వాటికి నా ధన్యవాదాలు.

★

---

(110 వ పేజీ తరువాయి)

వ్యవహారాలు పూర్తికాగానే, ఐదు లక్షల రుణాన్ని కూడా అందజేస్తున్నది. జూబ్లీహిల్స్‌లో సేకరించబడిన ఈ స్థలం బంజారాహిల్స్‌రోడ్డుకు రెండున్నర మైళ్ళదూరంలోనే ఉన్నది. ఈ స్థలం స్టూడియోల నిర్మాణం కోసం చాలా అనువైన ప్రదేశమని విజ్ఞులు అభిప్రాయ పడ్డారు.

రాజధానిలోనే స్వంత స్టూడియో ఒకటి నిర్మించుకోవాలని నటుడు ఎన్. టి. రామారావు నిర్ణయించుకున్నారు. మలకపేటలోని తీగల్ గూడా వద్ద దాదాపు 50 ఎకరాల స్థలాన్ని సముచితమైన ధరలకు లభింపజేయవలసినదిగా ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్నారు. ప్రభుత్వం ఆ స్థలానికి సంబంధించిన వివరాలను ప్రస్తుతం పరిశీలిస్తున్నది. బొంబాయి నుండికూడా కొందరు నిర్మాతలు ఆ మధ్య హైదరాబాదు రావడం, స్థలాన్ని కేటాయించ